నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023 | JANAGAON | పేజీలు PAGES : 8




ప్రజలకు అభివాదం తెలుపుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో అభ్యర్థి కడియం శ్రీహరి



- ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం
- కడియంను గెలిపిస్తే అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది.. శ్రీహరి చరిత్ర చాలా పెద్దది
- ఆయన వస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి అయితది
- శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడం
- ఆయన మంచి పదవిలో ప్రజాసేవలో ఉంటడు
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

- మధ్య పేజీలో

బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్‌గ్రేడ్

# స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం

'బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించండి.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం.. ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఆటోలకు ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం.. శ్రీహరికి గొప్ప చరిత్ర ఉన్నది.. ఆయనను గెలిపిస్తే మీరు అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివారెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు కనీవినీ ఎరుగని తీరులో తరలి వచ్చిన ప్రజలనుద్దేశించి బీఆర్‌ఎస్ అధినేత మాట్లాడారు. శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడబోమని, ఆయనకు కూడా బ్రహ్మాండమైన హోదా ఉంటుందని, మంచి పదవిలో ప్రజాసేవలోనే ఉంటారని, అందులో ఎలాంటి అనుమానం వద్దని సీఎం స్పష్టం చేశారు. 'శ్రీహరి మంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు ఘనపురం అభివృద్ధి, రైతులు, ప్రజల కోసం ఎట్లా తండ్లాడిండో మీ అందరికీ తెలుసు.. ఆయనను గెలిపిస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది' అని స్పష్టం చేశారు.

- జనగామ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)



ప్రజాఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు



# స్టేషన్.. ఘనహోరు

దండులా కదిలివచ్చిన జనం

- మార్మోగిన 'గులాబీల జెండలే రామక' పాట
- ఆకట్టుకున్న కళాబృందాల ఆటపాటలు
- అంచనాకు మించి స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నయా జోష్

- మధ్య పేజీలో

స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం శివారెడ్డిపల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ జనసంద్రమైంది. సీఎం కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి దండులా కదలివచ్చిన వేలాదిమంది ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులతో సభా ప్రాంగణం గులాబీ జాతరను తలపించింది. వేదికపై కళాబృందాల ఆటపాటలు ఆకట్టుకోగా 'గులాబీల జెండలే రామక.. గుర్తుల గుర్తుంచుకో రామక' పాటలతో సభ ఆవరణంతా మార్మోగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో జనం ఈలలు, చప్పట్లు, కేరింతలు కొట్టగా ఆద్యంతం సభ ఉత్సాహంగా సాగింది. అంచనాకు మించి సభ సక్సెస్ కావడంతో బీఆర్‌ఎస్ నాయకులు, శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది.

- జనగామ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)